ఓం నమోభగవతే శ్రీరమణాయ

ఉమా సహస్రము

(పంచమ శతకము – ప్రథమ స్తబకము)

సప్తదశ స్తబకము

మూ॥ పాప విధూతౌ నిర్మలగఙ్గా
తాపనిరాసే చన్ద్రమరీచిః
భర్గపురన్ధ్రీ హాసకలామే
భద్రమమిశ్రం కాఽపికరోతు॥ 1

పాపములను తొలఁగించుటకు నిర్మలగంగయు, తాపములను నిరసించుటకు చంద్రమరీచియు, అనిర్వచనీయయునగు భర్గపురంధ్రీ హాసకల నాకు అమిశ్రమగు కల్యాణము నొసఁగుఁగాత!

ప్రభ:- అజ్ఞానమును తొలఁగించు పరమేశ్వరునికి పురంధ్రియగు మాయమ్మ చిఱునవ్వు గంగవలె పాపములను రూపుమాపును. చంద్రకళవలె తాపముల యేపు మాపును. అది యెట్టిదో చెప్పఁజాలను. అమిశ్రము = శుద్ధము అసాంసర్గికము. కల్యాణము = భద్రము, మహేశ్వరీహాసకల. పాపశమనమున గంగయు, తాపహరణమున చంద్రకాంతియు, అని ద్వివిధముగా నుల్లేఖింపఁబడుట వలన ఉల్లేఖమలం కారమగుచున్నది.

మూ॥ శిష్టకులానాం సమ్మదయిత్రీ
దుష్టజనానాం సంశమయిత్రీ
కష్టమపారం పాదజుషో మే
విష్టపరాజ్ఞీ సా విధునోతు ॥ 2

శిష్టకులములకు (సజ్జన వంశములకు) సమ్మదమును గలిగించునదియు, దుష్టజనములను సంశమింపఁజేయునదియు నగు – ఆ భువనేశ్వరి – పదసేవినగు నాయొక్క అపారమగు కష్టమును తొలఁగించుఁగాత!

మూ॥ నూతన భాస్వద్ బిమ్బనిభాఙ్ఘ్రిం
శీతలరశ్మి ద్వేషి ముఖాబ్జామ్ ।
ఖ్యాతవిభూతిం పుష్పశరారేః
పూతచరిత్రాం యోషితమీడే॥ 3

బాలసూర్యోపమ చరణయు, శీతకిరణ ద్వేషిముఖారవిందయు, విశ్రుతవిభూతియు, పూతచరిత్రయు, పుష్పబాణవైరియగు శివుని కాంతయు నగుపార్వతిని స్తుతించుచున్నాను.

మూ॥ ఉజ్జ్వలతారే వ్యోమ్ని లసన్తీ
సారసబన్ధౌ భాతి తపన్తీ
శీతలభాసా చిన్తనకర్త్రీ
పాతుకులం మే విష్టపభర్త్రీ॥ 4

ఉజ్జ్వల తారమగు నాకాశమున క్రీడించునదియు, కమలమిత్రుఁడగు భాస్కరునియందు తపించునదియు, శీతకిరణుని చేత చింతించునదియు, అగు లోకభర్త్రి – నాకులమును రక్షించుఁగాత!

ప్రభ:- 'తప' 'ఆలోచనే' అనుధాతువు వలన నిష్పన్నమగుట వలన 'తపించునది' అన ఆలోచించునదియని యర్థమగును. సూర్యునకు తపోధర్మమును, చక్షుర్ధర్మమును గూడగలదు. కావున నచట తపించునదియని చెప్పఁబడినది. శీతకిరణుఁడన చంద్రుఁడు. చంద్రుఁడే మనస్సని శ్రుతియందు చెప్పఁబడినది. కావున చంద్రుని చేత ధ్యానించునది యని చెప్పఁబడినది.

మూ॥ ప్రాణమనోవాగ్ వ్యస్త విభూతి
రోక విధాతుః కాచనభూతిః
పుష్కరపృథ్వీ పావకరూపా
శుష్కమఘం నః సా విదధాతు॥ 5

ప్రాణము చేతను, మనస్సు చేతను, వాక్కు చేతను విభజించబడిన విభూతిగలదియు, సర్వలోక స్రష్టయగు నీశ్వరుని యొక్క అనిర్వాచ్యభూతియు, నీరు – అన్నము – తేజస్సు (అగ్ని) అనునవి రూపముగాఁ గలదియు, నగు పరమేశ్వరి – నాదురితమును నిస్సారము నొనర్చుఁగాత!

ప్రభ:-జలాన్న తేజస్సుల యొక్క అణిష్ఠాంశములు ఇచ్చట క్రమముగా, ప్రాణ, మనో, వాగ్ ధాతువులను విభూతులుగాఁ జెప్పఁబడినవి. ప్రాణము – జలమయ మనియు, మనస్సన్నమయ మనియు, వాక్కు – తేజోమయమనియు, నింతకుముందే వ్యాఖ్యానింపఁబడినది. ప్రాణ – మనో – వాక్ కృతమగు పాపమును హరించుటకు జలాదిరూపిణి యగు దేవి ప్రార్థింపఁబడినదని తెలియునది.

మూ॥ ఇష్ట ఫలానా మమ్బ! సమృద్ధ్యై
కష్టఫలానాం తత్ క్షణ ధూత్యై
చేష్టి తలేశోద్దీపితశక్తిం
విష్టప భర్త్రి త్వా మహ మీడే॥ 6

జగద్రాజ్ఞీ! అమ్మా! అభీష్టములగు సుఖఫలముల యొక్క సమృద్ధి కొఱకును, కష్ట ఫలముల యొక్క సద్యోనాశము కొఱకును, చేష్టిత లేశము చేత ఉత్తేజితమగు శక్తిగల నిన్ను స్తుతించుచుందును.

ప్రభ:- కష్టఫలములు = దుఃఖానుభవములు, చేష్టితలేశము = ఈ షచ్చలన విశేషము. అమ్మ యొక్క అల్పమగు కదలిక వలననే ప్రాణులయందలి శక్తి యుద్దీపించును.

మూ॥ భూమిరుహాగ్ర స్థాపిత భాణ్డాత్
యో మధుపాయం పాయ మజస్రమ్
విస్మృత విశ్వో నన్దతి మాతః !
తత్రకిల త్వం ధామ దధాసి॥ 7

మాతా! వృక్షాగ్రమునందు స్థాపింపఁబడిన పాత్రము నుండి (తీయఁబడిన మదకరమగు) మధువును త్రాగి త్రాగి ప్రపంచమును మరచి – ఎవ్వఁడు – ఆనందించునో, వానియందు నీవు స్థితినొందుచుందువు (వసింతువు) గదా!

ప్రభ:- ఇచ్చట వృక్షమే - శరీరము. దానియగ్రమే - శిరస్సు, దాని యందున్న సహస్రారమే - భాండము; అందున్న మధువు సోమరసమగు అమృతము. తత్ పానముచేత బ్రహ్మానందజమగు మదమును, దానిచేత ప్రపంచ విస్మరణము (మరపు)ను, గలుగుచున్నది. నారికేల తాలాదివృక్షము యొక్క అగ్రమున మట్టికుండను గట్టి లోకమునందలి మనుష్యుఁడు మద్యమును గ్రహించుచున్నాఁడు. అత్యధికమగు తత్ పానము చేత మత్తుఁడై జగత్తును మరచుచున్నాఁడు. ఇచట నుపమేయమగు విషయము – దేహాదికము. ఉపమానమగు విషయి – వృక్షాదికము. అందు విషయమగు దేహాదులను స్వశబ్దముచేఁ జెప్పక, విషయివాచకములగు వృక్షాదులను మాత్రమే చెప్పుటవలన విషయనిగరణము చేయఁబడినది. కావుననిది ''రూపకాతిశయోక్తి'' అగును.

మూ॥ కో౽పిసహస్రై రేషముఖానాం
తేష ఇతీడ్యః పన్నగరాజః
ఉద్గిరతీదం యద్ వదనేభ్యో
దేవి! తనోమే తద్బతపాసి॥ 4

''వీడు, ఇట్టివాఁడు'' అని నిర్దేశించుటకు వీలుపడనివాఁడు కనుకనే పన్నగరాజగు ఆదిశేషుఁడు – సహస్ర ముఖములచే స్తుతింపఁదగిన

వాఁడగుచున్నాఁడు. అతఁడు తనవదనము నుండి యా విషయమును నా శరీరమునఁ గ్రక్కుచున్నాఁడు. కావున దాని నుండి నన్ను రక్షించుచున్నావు. హా! ఎంతకష్టము!

ప్రభ:- అమృతమును మధించునపుడు అమృతోదయము కంటె ముందు గరలమువలె, దేవి చేత ననుగ్రహింపఁబడిన మహాయోగము ప్రచలితమగునపుడు ఒకానొకసిద్ధి కలుగుటకు ముందు భరించుటకు శక్యము కాని తాపము బయలు వెడలి దేహము నావరించుచున్నది. దాని నుండి నీవే నన్ను రక్షించుచున్నావని భావము. **యోగ నిష్ఠుడగు ఈ కవి - స్వానుభవము నిచట నిట్లు ప్రస్తావించెనని తెలియునది.**

మూ॥ సాకమమేయే! దేవి! భవత్యా
పాతు మహన్తా యావదుదాస్యా
తావదియం తాం మూర్ఛయతీ శే
పన్నగ రాజోద్గారజధారా॥ 9

అమేయవగు దేవీ! ఉద్గీర్ణమగు గరలమును నీతోఁగూడ త్రాగుటకు (అనుభవించుటకు) ఎంతకాలమీయహంత (అహంభావము) ఉదాసీనతతో నుండునో, అంతకాలమును ఈ యాది శేషుని విషధార – ఆయహంతను మూర్ఛిల్లఁ జేయుచుండును.

ప్రభ:- అమృతవాహిని వగు నీతోఁగూడ, అమృతము కంటె పూర్వము బయలు వెడలు విషమును భుజించుటకు ఎంత కాలమీయహంత ఉదాసీనమై యుండునో, అంతకాలమును గూడ ఈ విషధార దానిని మూర్ఛితనొనర్చు చుండును. ఇందులకు నేనేమి చేయుదును? అని తాత్పర్యము. ఆమేయవు = మానాతీతవు.

అవ- ఈ యవస్థయందు అనుభవింపఁబడుచున్న క్లేశములను మరలఁ దెలుపుచున్నాఁడు.

మూ॥ శామ్యతి చిన్తా జీవితమస్యా
మిన్ద్రియసత్తాఽప్యస్త ముపైతి
యాతి నిరుద్ధాహాగల దేశే
సంశయ మేషా మాతరహన్తా॥ 10

మాతా! ఈ విషధారయందు – చింతనము యొక్క జీవితము శాంతమగుచున్నది. ఇంద్రియసత్త (వర్తనము) నాశనమగుచున్నది. ఈయహంత - కంఠ ప్రదేశమున నిరుద్ధమై (స్తంభించినదై) సంశయమును పొందుచున్నది (కలిగించుచున్నది).

ప్రభ:- ఈ విషము – ప్రవహించునపుడు చింతనము – వ్యుత్ప్రాయమగుచున్నది. చక్షురాదీంద్రియముల నడువడి కాన్పింపకున్నది. ఈ యహంత ('నేను' అనుదాని యొక్క భావము) కంఠమున నిరోధింపఁబడి– శక్తి విలాసవంతుఁడనై యోగమునందున్న నాకు మృత్యువు సంభవించినదా? అని సంశయింపఁజేయుచున్నది.

మూ॥ గౌరి! మహేశ ప్రాణసఖీమాం
పాహి విపన్నాం మాత రహన్తామ్।
సాయదిజీవేదీశ్వరి! తుభ్యం
దాసజనస్తామర్పయతేఽయమ్॥ 11

గౌరీ! మహేశ్వర ప్రాణసఖీ! జననీ! ఈ దృశమగు నాపదనొందిన యీయహంతను రక్షింపుము. ఈశ్వరీ! అది జీవించునెడల – ఈ దాసజనుఁడు నీకొఱకు – ఆయహంతను సమర్పించుకొనును.

ప్రభ:- యోగసాధన విశేషము – ప్రవర్తించునపుడు – ఈ దృశ్యములగు అవాంతర క్లేశములు కలుగుచుండును. అప్పుడెన్నఁడును గూడ – ఈ అహంభావ విలయమును గోరఁదగదు. ఏలయనిన? ఈయహంత– పరమేశ్వరికి

సమర్పింపఁదగియున్నది. ఇది దుఃఖముల యందు ప్రచురించునెడల తిరుగ, దుఃఖముల వృద్ధినొందుచు పుట్టుచునుండును, కావున నీదృశమగు నవస్థ - అహంతకుఁ గలుగఁగూడదని యిట్లు చెప్పఁబడినది.

అవ:-''అహంత- శుద్ధము కాని యెడల నది యర్పింపఁదగినది కాదు'' అను నభిప్రాయమునఁ చెప్పుచున్నాడు.

మూ॥ త్వత్ స్మృతి వీర్యాచ్ఛాన్తి సమృద్ధాం
మాత రహన్తాం శుద్ధతమాం యే
ఆత్మభుజిష్యాం కర్తుమిదానీం
శాన్తధియస్తేకో ఽ స్తి వికల్పః॥ 12

మాతా! ప్రశాంత బుద్ధినగు నాయీయహంతను - నిన్ను స్మరించుటచేఁ గలిగిన బలము వలన నుదయించిన శాంతితో నిండినదానిని గాను, మిక్కిలి శుద్ధమగు దానినిగాను, ఆత్మభుజిష్యను (ఆత్మచే నియోగింపఁదగినదానిని) గాను, చేయుటకు - ఏల సంశయించుచున్నావు?

ప్రభ:- ''నియోజ్యకింఙ్కర ప్రేష్యభుజిష్య పరిచారకాః'' అను నమరోక్తి వలన 'భుజిష్య' శబ్దమునకు - కింకరుఁడర్థమగును. పరిశుద్ధమగు నాయీయహంతను ఆత్మ నియోజ్య నొనర్చుటకు నీవు వికల్పింపఁదగదని భావము.

మూ॥ మన్దరధారీ నామృత హేతుః
వాసుకి రజ్జు ర్నామృతహేతుః
మన్థనహేతు స్సాఽమృతహేతుః
సర్వబలాత్మా శర్వపురన్ధ్రీ॥ 13

అమృతమును మథించునపుడు మందరగిరిని ధరించిన కూర్మము (హరి) అమృత హేతువు కాదు. వాసుకియగుత్రాడు (గూడ) అమృత హేతువు కాదు. సర్వబలాత్మ యగుట వలన మంథన హేతువగు శర్వాణియే అమృత హేతువు.

ప్రభ:- మందరధారియగు కూర్మము గాని, రజ్జువగు వాసుకిగాని, అమృత లాభకారణముగా నేరదు. సర్వబలాత్మ - అనఁగా సర్వబలమునకును జీవభూత, లేక సమస్త బలమును శరీరము గాఁగలదియగు పరమేశ్వరియే - మథనమునకును, అమృత లాభమునకును గూడ కారణమని భావము. **అమృతమథన వృత్తాంతము యొక్క గూఢ మగుతత్త్వమును శ్లోకద్వయముచేఁ దెలుపుచున్నాఁడు.**

మూ॥ ప్రాణిశరీరం మన్దరశైలో
మూలసరోజం కచ్ఛపరాజః
పూర్ణమన స్తం క్షీరసముద్రః
పృష్ఠగవీణా వాసుకిరజ్జుః ॥ 14

ప్రాణి శరీరము - మందర పర్వతము. మూలాధార కమలము - కచ్ఛపరాజు. (కూర్మరాజు) పూర్ణమగు ఆకాశము - దహరమను హృదయము క్షీర సముద్రము, వెన్నెముకయగు వీణాదండము - వాసుకి యగుత్రాడు.

మూ॥ దక్షిణనాడీ - నిర్జరసేనా
వామగనాడీ - దానవసేనా
శక్తి విలాసో - మన్థనకృత్యం
శీర్షజధారా - కాఽపిసుధోక్తా॥ 15

దక్షిణనాడి - దేవసేన, వామగ నాడి - అసుర సేన, శక్తి విలాసము - మన్థనకృత్యము. శీర్షజమగు నొకానొకధార - అమృతము.

ప్రభ:-శరీర మధ్యమునందున్న సుషుమ్నా నాడికి అపసవ్య భాగమునందున్న పింగళయను పేరుగల దక్షిణనాడి - అమర సేనయగుచున్నది. ఆసుషుమ్నకు సవ్యభాగమునందున్న ఇలయను పేరుగల వామగ నాడి - అసుర

సేనయగుచున్నది. శక్తి యొక్క క్రీడయే – మథనమను కార్యమగుచున్నది. సహస్రారకమలమునుండి నిస్సరించిన (బయలు వెడలిన) అనిర్వచనీయమగు ఆనందధార – అమృతమని చెప్పఁబడినది.

మూ॥ కణ్ఠనిరుద్ధే భూరివిషాగ్నౌ
తైజసలిఙ్గావాసిహరేణ
త్వద్ బలజాతం స్వాదమృతం కో
దేవి! నిపీయ ప్రేత ఇహస్యాత్। 16

దేవీ! అమృతమథన సమయమున, వాసుకి ముఖమునుండి మొదట బయలు వెడలిన మహా విషాగ్ని – తేజోమయలింగనివాసియగు రుద్రునిచేత కంఠమున నిరోధింపఁబడునపుడు నీబలముచే నుదయించిన మధురమగు నమృతమును త్రాగి, యీలోకమునందున్న వాఁడెవ్వఁడు శరీరమునుడిగి ప్రేతలోకము నొందును?

ప్రభ:-అమృతమథనమున మొదట నిర్గమించిన గరలమును రుద్రుఁడు తన కంఠమున నిరోధించెను. తదుపరి నీ ప్రభావముచే జనించిన యమృతమును పానమొనర్చినవాఁడు – మృతినొందఁడు అనిభావము. ''తేజోమయలింగనివాసియగు హరునిచేత'' అనుటచేత నీయంశము చెప్పఁదగియున్నది. **షట్చక్రభేదమార్గము ననుసరించువారి మతమున మూలాధార - స్వాధిష్ఠాన -మణిపూర - అనాహత - విశుద్ధ - అజ్ఞాచక్రములారును - అగ్ని - సూర్య - సోమఖండములుగా వ్యవహరింపబడుచున్నవి.** అందు, మొదటివగు మూలాధార – స్వాధిష్ఠానములు అగ్ని మండలమని వ్యవహరింపఁబడును. ఆయగ్ని మండలమే మూలాధారమునందలి తైజసలింగమని చెప్పఁబడును. అచ్చటనున్న హరుఁడు – విషప్రసారమును కంఠస్థలమునందే నిరోధించునని యర్థము. **ఇచట యోగనిష్ఠుడిడును, కవియునగు నీయాచార్యునకు - ఈ యరుణాచలక్షేత్రమున నివసించునపుడు - ఈ యనుభవము కలిగెను.** అరుణాచలమునందలి శివలింగము

- తైజసలింగమని పురాణములయందు ప్రసిద్ధమగుచున్నది. ఆ తేజోమయమగు నరుణాచలలింగమున వసించుచున్న భగవంతుఁడగు హరునిచేత విషమదధార. నాకంఠమునందే నిరోధింపఁబడినది. తరువాత నీబలముచే నుదయించిన యమృతమును ద్రావితిని – అనిభావము.

మూ॥ యేనవిభుస్తే మాద్యతి శర్వో
యత్ర శివే త్వం క్రీడసి హృష్టా
సమ్మదమూలం తం మదమాద్యే
వర్ధయపుత్రేఽనుగ్రమపాత్రే॥ 17

శివా! భగవతీ! నీవిభుఁడగు శివుఁడు – ఏమదము చేత మదించు (హర్షించు)చున్నాఁడో, నీవు– ఏమదమునందే సంతుష్టవై విలసించుచున్నావో, సమ్మదమూలమగు – ఆమదమును, ఆద్యపుత్రుఁడగు (జ్యేష్ఠ పుత్రుఁడగు) గణపతియందు వర్ధమానము నొనరింపుము.

ప్రభ:- మదించుచున్నాఁడో = మోదలహరి ననుభవించుచున్నాఁడో, వర్ధమానము నొనరింపుము = వృద్ధినొందింపుము.

మూ॥ యోమద మీదృఙ్మార్గము పేక్ష్య
స్వార్ విభుపూజ్యే గర్వసమేతః॥
ఆహరతి శ్రీ బాహ్యసమృద్ధ్యా,
నాసురయావా సోఽఽసుర ఉక్తః॥ 18

స్వర్గరాజపూజ్యవగు జననీ! గర్వ (అహంకార) సమేతుఁడగు ఏమనుష్యుఁడు– పూర్వశ్లోకమునఁ జెప్పఁబడిన సమ్మదమూలమగు నిటువంటి మార్గము గల మదమును (హర్షమును) ఉపేక్షించి (తిరస్కరించి) సంపదయొక్క బాహ్యసమృద్ధిచేతఁగానీ, సురచేతఁగానీ, మదమును (హర్షమును) సంపాదించుచుండునో, వాఁడే అసురుఁడని చెప్పబడియెను.

ప్రభ:- ఆ సహజమగు ఆనందమునకు మూలమగు మదమును గోరక, ధన సాధ్యమగు బాహ్య పూజాసామాగ్రి చేతఁగాని, హాలచేత (కల్లుచేత) గాని మదమునాహరించువాఁడే- అసురుఁడు. అతఁడు దివ్యమార్గము నొందఁజాలఁడు, ఆ దివ్యమార్గము ముందు. ''కేళ_సియజన్తే'' ఇత్యాది శ్లోకములయందు చెప్పఁబడును.

మూ॥ తామ్యతి తీవ్రాఫేననిషేవీ
క్లామ్యతి సంవిత్ పత్రనిషేవీ
భ్రామ్యతి హాలాభాణ్డ నిషేవీ
శామ్యతి శీర్షద్రావ నిషేవీ. 19

తీవ్రమగు అఫేనమును (అహిఫేనమును, అనఁగా నల్లమందును) సేవించువాఁడు - ఖేదము నొందును. సంవిత్పత్రమును (మాదకద్రవ్య విశేషమగు గంజాయిని) నిషేవించువాఁడు - గ్లానినొందును. హాలా భాండమును (సురాపూర్ణమగు పానపాత్రమును) నిషేవించువాఁడు భ్రాంతినొందును. శీర్షద్రావమును నిషేవించువాఁడు శాంతినొందును

ప్రభ:- నల్లమందును పయోగించువానికి చివరకు ఖేదము కలుగును. జ్ఞానపత్రమను పేరుగల గంజాయిని సేవించువానికి తుదకు హర్షము క్షీణించును. అమితమగు సురాపానము నొనర్చువానికి తెలివి నశించును. **శీర్షమునుండి ద్రవించు సోమరసము నాస్వాదించు వానికి మాత్రమే శాంతి లభించును.** ఇట్లు 'నల్లమందు' మున్నగు మాదకద్రవ్యముల వలనఁ గలిగిన మదము - వినాశహేతువగును. సహస్రార సోమరసమువలన గలిగినమదము శాంతి జనకమగును - అనిభావము.

మూ॥ అస్తువిరేకే పథ్యమ ఫేనం
పత్రమజీర్ణేష్వస్తు నిషేవ్యమ్।
అస్తుహితం తద్యక్ష్మణిమద్యం
సంసృతిహారీ దేవి! రసస్తే॥ 20

మాదకద్రవ్యమగు నల్లమందు - అతిసారాది రోగమునందు (అజీర్త్యాది జన్యమగు విరేచనము నందు) పథ్యము - (హితము) కావచ్చును. గంజాయి - మందాగ్ని రూపములగు నజీర్ణములయందు, జఠరాగ్ని దీపనము కొఱకు సేవింపఁదగినది కావచ్చును. మద్యము (కల్లు) క్షయరోగమునందు హితము కావచ్చును. భవత్సంబంధియగు సోమరసము మాత్రము - సంసృతిని హరించునది యగుచున్నది.

ప్రభ:- నల్లమందు మొదలగు నిషాచేయు వస్తువు - వైద్యమునందు ప్రయోగింపబడి గుణమునిచ్చును. తదితర సమయములందు దోషమునే కలిగించును. అని భావము.

అవ:- సత్త్వగుణులగు మహాత్ములు వీనిని సేవించినను దోషయుక్తులు కానేరరనియాశంకించి - సత్వగుణసమృద్ధులగు మహాత్ములు- మార్గదర్శకులు, కావున వారుకూడ వీనిని సేవింపఁగూడదనుచున్నాఁడు.

మూ॥ నైవ మహాన్తస్సత్త్వసమృద్ధాః
సర్వమ దేష్వప్యమ్బ! చలన్తు
అల్పజనానాం మాదకవస్తు
ప్రాశనమీశే నాశనముక్తమ్॥ 21

అమ్మా! ఈశ్వరీ! సత్త్వగుణ సమృద్ధులగు మహా పురుషులు గూడ మీఁదఁ దెలుపబడిన మాదక ద్రవ్యములను సేవింపఁగూడదు. అల్పసత్త్వులగు మనుష్యులకు మదకర వస్తుప్రాశనము - నాశనమని చెప్పఁబడినది.

ప్రభ:- నాశనమనఁగా నిచట పాతకమనునర్థమును గ్రహించునది.

మూ॥ కేఽపియజన్తే యస్మధుమాంసైః
త్వాం(త్రిపురా రేర్జీవితనాథే!
అ(త్రనయాగో దూషణభాగీ
(ద్రవ్యససక్తో దుష్యతియష్టా॥ 22

(త్రిపురారి జీవితేశ్వరివగు జననీ! కొందరు తాం(త్రికులు – నిన్ను మధు – మాంసాదుల చేత యజింతురు. (పూజించుచుందురు) ఈ విషయమున యాగము (యజనకర్మ) దూషణభాగి (నిందింపదగినవంతు గలది) కాదు. కాని యామధుమాంసాదికమగు (ద్రవ్యమునందు ఆసక్తిగలవాఁడగు యాజకుఁడు దోషియగుచున్నాఁడు.

(ప్రభ:- ఏదో యొక సాధనము చేత యజించుట – (యాగ మొనర్చుట) గుణ సంపాదకమేయగును. **మధుమాంసాదులగు వస్తువుల యందలి యాసక్తిమా(త్రము దోషకారియగునని భావము.**

మూ॥ దక్షిణమార్గే సిద్ధ్యతిభక్తః
సవ్యసరణ్యాం సిద్ధ్యతివీరః
సేశ్వరి! సవ్యేనాఽప్యపసవ్యే
సిద్ధ్యతిది వ్యేత్వధ్వనిమానీ॥ 23

ఈశ్వరీ! దక్షిణమార్గము నందు భక్తుఁడు సిద్ధుఁడగుచున్నాఁడు. సవ్య (వామ) మార్గమున వీరుఁడు – సిద్ధుడగుచున్నాడు. సవ్య(వామ) మార్గము నందును, అపసవ్య (దక్షిణ) మార్గమునందును గూడ – మౌని సిద్ధుఁడుకాఁడు? కాని దివ్య మార్గమున సిద్ధినొందుచున్నాఁడు.

(ప్రభ:- ఉపాసకుఁడుపాసింపఁదగిన మార్గములు మూఁడున్నవి. అవి సవ్యము – అపసవ్యము – దివ్యము – అనుపేళ్ళు గలవి. అందు సవ్యమార్గము – వామ మార్గమనియు, కులాచారపథమనియు జెప్పఁబడును. ఈ మార్గముచేత

శక్తినుపాసించువారికి మధు– మాంసాదికమగు మకార పంచకము (ప్రధానమను నంశము – దాని యందుఁజెప్పఁబడినది. ఇది కులాచారమునకు సంబంధించిన మార్గము. కావున నీకులమార్గము ననుసరించునతఁడు కౌలుఁడని చెప్పఁబడును. కావున నీ వామ మార్గము ననుసరించి మధుమాంసముల చేత దేవి నుపాసించు కౌలుఁడు – ''వీరుఁడు'' అగును, అపసవ్యమను మార్గము– దక్షిణమార్గమనియు, సమయాచారపథమనియుఁ జెప్పబడును. ఈ సమయాచారము చేత దేవినుపాసించునతఁడు భక్తుఁడగును. సమయాచారము నందు భక్తియే(ప్రధానము. దివ్య మార్గము – మీది రెండు మార్గముల కంటెను వేఱయినది మీఁది శ్లోకమున దాని స్వరూపము వివరింపఁబడుచున్నది. సవ్యాపసవ్యములను విడిచి, యీ దివ్య మార్గము నా(శ్రయించునతఁడు మౌనియగును. తాం(త్రికులు – వామాచారునకు వీరభావమును, సమయాచారునకు పశుభావమును, దివ్యమార్గస్థునకు దివ్యభావమును జెప్పుదురు. ఈ శ్లోకమునందలి పూర్వార్థమున పశు – వీర భావములను ఉత్తరార్థమున దివ్యభావమును, జెప్పఁబడినవ ని(గహించునది.

మూ॥ నార్చనభారో నాఽపిజపోఽస్యాం
దివ్యసరణ్యాం భవ్యతమాయామ్
కేవలమమ్బాపాదసరోజం
నిశ్చలమత్యా మృగ్యమజ(స్రమ్ 24

భవ్యతమమగు – ఈ దివ్య మార్గమున అర్చన భారముగాని, జపముగాని లేదు, నిశ్చలమతితో నిరంతరమును దేవీపాదారవిందమునే యన్వేషింపవలయును.

(ప్రభ:- అత్యంత శుభమగు నీదివ్యమార్గము నా(శ్రయించువానికి పూజోపకరణ సామ(గ్రీ సంపాదన భారము లేదు. యథావిధిగా మం(త్రమును పురశ్చరణముచేయ నక్కరలేదు. దివ్యమార్గగామియగు నతఁడు – నిర్ధారితమగు దేవీపదాన్వేషణమును మా(త్రమే చేయవలయును. (అతడు బహిరంగపూజా పద్ధతిని గాని, జపమును గాని యపేక్షింపఁడని భావము)

మూ॥ కాచిదమూల్యా చమ్పకమాలా
వృత్తనిబద్ధా మఞ్జులమాలా
అస్తుగణేశ స్యేశ్వర కాన్తా
కణ్ఠవిలోలా చమ్పకమాలా॥ 25

గణపతికి సంబంధించినదియు, అనిర్వచనీయుమును, అగుచు చంపకమాలా వృత్తరచితమును, అమూల్యము అగు మంజులమాలను, (మృదుమధుర పదార్థ గుంఫితమగు పద్య పంక్తి, లేక కోమలమగు పూల దండ) చంపకమాలయై, ఈశ్వరకాంత యొక్క కంఠమున విశేషముగా చలించుఁగాత!

ప్రభ:- నా యీ స్తుతి - యీశ్వరీకంఠమున చంపక పుష్పమాలగా నొనర్పబడుఁగాతమని యర్థము. అమూల్య, మంజులమాలలు - శ్లిష్టములగు విశేషణములు ''కంఠమున విశేషముగా చలించుగాత!'' అనుచోట లక్షణచేత కంఠమునకు నాదమునర్థముగాఁ జెప్పు నెడల ''భగవతీ కంఠ ధ్వనియందు నాకృతి ప్రచలితమగు గాత'' అనుభావమేర్పడును. ''కంఠోవాచకశబ్దేస్యాత్ సన్నిధానే గలేధ్వనౌ'' అని నానార్థరత్నమాల - చెప్పుచున్నది. ఏకాంతభక్తుఁడను, పుత్రుఁడను, అగు నాచేత రచితమగు నీస్తుతి నాలించి యాదేవి కూడ - ఈ నా పుత్రుఁడు- అమూల్య రమణీయమగు స్తుతిని నిబంధించెనని తానుగూడ దీనిని సూక్ష్మముగా పలుకుచుండును గాత! ఇచట- ఉపమానమగు చంపక పుష్పమాల, ప్రకృతమునందుపయోగించి, విషయమగు చంపక మాలాస్తుతి రూపమున పరిణమించుట వలన ఇది - శ్లేషోత్థాపితమగు పరిణామాలం కారమగుచున్నది.

ఇది - సవ్యాఖ్యమగు పదునేడవ స్తబకము.

****

ఓం నమోభగవతే శ్రీరమణాయ

ఉమాసహస్రము

(పంచమ శతకము – ద్వితీయ స్తబకము)

అష్టాదశస్తబకము

అవ:- పదునెనిమిదవది యగు నీ స్తబకమున దేవీరూపము నభివర్ణించి పిండాండము నందు దాని తత్త్వము నుగ్గడించుచున్నాఁడు.

మూ॥ ధున్వన్త్వ స్తిమిరతతిం హరి త్తటీనాం
ధిన్వన్త్యః పురమథనస్యలోచనాని।
స్కన్దామ్బాహసితరుచో హరన్తుమోహం
సాన్ద్రం మేహృదయగతం ప్రసహ్యాసద్యః॥ 1

దిక్ ప్రదేశములయందున్న తిమిర విస్తృతిని తొలగించునవియు, రుద్రుని నేత్రత్రయమును సంతోషింపఁజేయునవియు, అగు సుబ్రహ్మణ్య జననీ మందస్మిత ప్రభలు – మదీయ హృదయ గతమును, సాంద్రమును, అగు మోహమును వెంటనే బలాత్కరించి తొలఁగించుఁగాత!

ప్రభ:- జ్ఞానప్రదుఁడగు సుబ్రహ్మణ్యుని జననియగు పరమేశ్వరి యొక్క మందస్మిత ప్రభలు – హృదయగతమగు మూలా జ్ఞానమును తొలఁగించుఁగాతమని ప్రార్థింపఁబడినది. కావున హృదయస్థిత- తమోఽ పహరణము కొఱకు స్కందాంబ – (సుబ్రహ్మణ్య జనని) అని చెప్పుట- రమణీయమగు నౌచిత్యమును సంఘటించుచున్నది.